

సాటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 26, ఏప్రిల్ 2025 పేజీలు - 8

# జిల్లా జైలును సందర్శించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ జిల్లా జైలులో ఖైదీలకు అన్ని వసతులతో పాటు, జైలు పరిశుభ్రంగా ఉందని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ తెలిపారు. ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా జైలును సందర్శించారు. జైలులోని అన్ని బ్యారక్స్‌ను, వంటగదిని, ఖైదీలకు పెట్టే ఆహార పదార్థాలను, భోజనాన్ని అన్నిటిని పరిశీలించారు. అంతేకాక ఖైదీలతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు బయట మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా జైలులో సుమారు 177 మంది ఖైదీలు ఉన్నారని, అందులో 21 మంది మహిళా ఖైదీలు ఉన్నట్లు తెలిపారు. జైలులో సౌకర్యాలన్నీ పరిశీలించడం జరిగిందని, అన్ని బ్యారక్స్‌ను పరిశీలించానని, అధికారుల ప్రవర్తన, సౌకర్యాలు, తదితర వివరాలగురించి ఖైదీలతో మాట్లాడి తెలుసుకోవడం జరిగిందని, జిల్లా జైలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా, నిబంధనల ప్రకారం ఖైదీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, ముఖ్యంగా ఖైదీలకు భోజనం, ఇతర సౌకర్యాలు బాగున్నాయని, వంటగది బాగుందని, జైలులో ఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పారు. ఖైదీల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేవని తెలిపారు. ఖైదీలలో కొంతమంది నైపుణ్యం కలిగిన వారు ఉన్నారని తెలిపారు. నియమ, నిబంధనల ప్రకారం జిల్లా జైలును బాగా నిర్వహిస్తుండడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్‌కు జిల్లా జైలు సూపరింటెండెంట్ ప్రమోద్ జైలులో ఖైదీల వివరాలు, సౌకర్యాలు, ఏర్పాట్లు, తదితర వివరాలను తెలియజేశారు. ఖైదీల సంక్షేమంలో భాగంగా వారి కోసం చేపట్టే కార్యక్రమాలను వివరించారు. జిల్లా జైలర్ బాలకృష్ణ ఉన్నారు. అంతకుముందు ఆర్ అండ్‌బి అతిథి గృహం వద్ద రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్‌కు నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్పి శివరామిరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ ఆసుపత్రులద్వారా అందిస్తున్న సేవలు, సంక్షేమ హాస్టల్ల ద్వారా అందిస్తున్న సేవలు, ఇతర కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, డి.ఎస్.పి శివరాంరెడ్డి, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.



ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర మానవ హక్కుల చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన గుత్తా



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాకాల రాములమ్మకు నలబై వేలు, పెండెం సంధ్య 33 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ స్కీం పేద ప్రజలకు వరమని తెలిపారు. ఈ పథకం ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ పథకాన్ని చాలా అద్భుతంగా అమలు చేస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు బుద్ధుడు, పట్ల జనార్దన్, జనపాల శ్రీను, మర్రి రమేష్, ఉయ్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మునగాలలో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు

**- జిల్లా కలెక్టర్ నందులాల్ పవర్**





మునగాల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం, భూభారతి చట్టం-2025 అవగాహన సదస్సు శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ నందులాల్ పవర్ భూ భారతి, మిగతా 2లో

# ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన ఎస్పీ

వివరాలు 8లో

# భూ సమస్యల పరిష్కారం కొరకే భూ భారతి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**



దామరచర్ల, మేజర్‌న్యూస్ : రైతులకు చట్టం భూ భారతి చట్టం భూ భారత్ చట్టంతో ధరణి సమస్యలకు చెక్. సాదా బైనమాలు పై కూడా అపిల్ చేసుకునే విధానం. గతంలో ధరణిలో సాంకేతిక సమస్యలు ఉండేవని భూ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టం (భూమి హక్కుల చట్టం- 2025) పై అవగాహన సదస్సులలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాలు నందు భూ భారతి పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందన్నారు. ధరణిలో పలు భూ సమస్యల పరిష్కారానికి అవకాశాలు లేవని, అలాంటిది భూ భారతి ద్వారా ఆ సమస్యలన్నింటికీ పరిష్కార మార్గం దొరుకుతుందన్నారు. ఎంతో మంది మేధావులు సంవత్సర కాలం పాటు ఆలోచించి, చర్చించి భూ భారతి చట్టం తీసుకువచ్చారని తెలిపారు.

# కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్‌లో చేరికలు



నల్గొండ (రామన్నపేట), మేజర్‌న్యూస్ : మండలంలోని కుంకుడు పాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు కన్నెబోయిన సత్తయ్య, బెల్లీ లింగయ్య, కన్నెబోయిన లింగయ్య, గుండెబోయిన నరసింహ, కన్నెబోయిన సైదులు, ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ సంతోష్ చారి, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పులిగిల్ల పరమేష్, మాజీ అధ్యక్షుడు గొలుసుల సత్తి, నాయకులు భోగ భద్రయ్య, వలిగొండ పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



నల్గొండ (రామన్నపేట), మేజర్‌న్యూస్ : రామన్నపేట మండలంలోని వెల్లంకి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వేసవి సెలవుల్లో విద్యార్థులను చేర్చుకోవడం కొరకు శుక్రవారం స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నందుకు మండల విద్యాధికారి గవ్వ జ్యోతి ప్రశంసించారు. వెల్లంకి గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన ఉచిత విద్య అందుతుందని తల్లిదండ్రులకు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి మాట్లాడుతూ సెలవుల్లోనే ప్రతి విద్యార్థి ఇంటికి వెళ్ళినప్పుడు వారి నుండి మంచి స్పందన వస్తుందని, సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నందున గ్రామ ప్రజలు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పులగం సులోచన, మాజీ చైర్మన్ కర్రె రాజు, ఉపాధ్యాయులు సోమిరెడ్డి, ఉయ్యాల బిక్షమయ్య, దూదిగామ సువర్ణ, మంధుగుల వెంకటయ్య, కొసనం మాధవి పాల్గొన్నారు.

# మునగాలలో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు

(మొదటిపేజీ తరువాయి)

రెవిన్యూ అవగాహన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వళన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం విది విధానాలు వివరించారు. స్థానిక తహసీల్దార్ ఆంజనేయులు, జిల్లా కలెక్టర్ నందులాల్ పవర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కోదాడ డివిజన్ మునగాల మండలంలో భూభారతి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మునగాల మండలంలోని ప్రజలు రైతులకు భూభారతి చట్టం విధి విధానాల గురించి వారితో చర్చించడం జరిగింది. రైతులు వారి సమస్యను చెప్పడం జరిగింది. వారికి ఇలాంటి సమస్యల పరిష్కారాలు చేయడానికి ఈ భూభారతి చట్టం రూపొందించడం జరిగింది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో రైతుల యొక్క సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టంలో అన్నిరకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ చేసుకోవచ్చుని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడా నికి ముందు భూముల సర్వే, మ్యాపింగ్, వారస త్వ భూములు, పెండింగ్ సాదాబైనామా దరఖా స్తుల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని వివరించారు. మనిషికి ఆధార్ కార్డులాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీనిద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండద న్నారు. గతంలో భూ సమస్యల పరిష్కారానికి కోర్టులకు వెళ్లాల్సి ఉండేదని, ఈచట్టం ద్వారా అలాంటి సమస్యలకు అప్పీల్ చేసుకుంటే కలెక్టర్ స్థాయిలో పరిష్కారం లభిస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలంలో భూభారతి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నాము ఇది పదవ మండలం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డిఓ సూర్యనారాయణ, ఎంపీడీవో రమేష్, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి దేవాలయానికి ఆర్థిక సహాయం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జటంగి బావిలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ కల్పన లక్ష్మీనర్సింహారెడ్డి రెడ్డి, పాటిమట్ల బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు బూడిద ప్రవీణ్ ఆర్థిక సహాయం అందచేశారు. రచ్చ కల్పన లక్ష్మీనర్సింహారెడ్డి స్వామివారి విగ్రహానికి 71 వేలు, అందించగా, బూడిద ప్రవీణ్ ధ్వజ స్థంభానికి రూ60,000లు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొండా సోమల్లు, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు రాంపాక నాగయ్య, మాజీ ఎంపిటీసీ పానుగుల్ల విష్ణుమూర్తి, పెద్దగొల్ల జటంగి రవి, కుమార్, మల్లేష్, భాస్కర్, సోమన్న, సంతోష్ పాల్గొన్నారు.

# జిల్లాలో చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### – గంజి మురళీధర్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

భువనగిరి, మేజర్‌న్యూస్ : జిల్లాలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేసారు. శుక్రవారం చేనేత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేనేత మరియు జోలి శాఖ డెవలప్మెంట్ అఫిసర్ రాజేశ్వర్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం గంజి మురళీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికునితోపాటు అనుబంధ కార్మికులకు అనుమతించాలని, నూలు సబ్సిడీ క్రింద కార్మికునికి అనుబంధ కార్మికులకు నగదు బదిలీ ద్వారా ప్రతీ నెల 3000/ రూపాయలు వారి బ్యాంక్ ఖాతల్లో జమ చెయ్యాలని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫిని రెండు లక్షల వరకు చెయ్యాలని కోరారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, చేనేత పరిశ్రమ, కార్మికుల ఉపాధికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేసారు. చేనేత రక్షణకు బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా ఉపాధ్యక్షులు కోడి బాలనర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు బోడ ఆంజనేయులు, జెల్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.




# అంతర్జాతీయ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఆరోగ్య అధికారి డాక్టర్ లిఖిత్ మాట్లాడుతూ మలేరియాను అంతం చేయడం మన చేతుల్లోనే ఉంటుందని దానికై ప్రతి ఒక్కరు కొన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలని పేర్కొన్నారు. మలేరియా జబ్బు ఆడ అనఫిలేస్ దోమలు కుట్టడం ద్వారా మనకు వ్యాపిస్తుందని, మన ఇంటి పరిసరాలలో, నీటి స్థావరాలలో దోమలు పెరిగి రాత్రి పూట కుట్టడం జరుగుతుందని తెలిపారు. దోమ పుట్టకూడదు దోమ కుట్టకూడదు. ఈ దోమ కుట్టడం వలన ఎక్కవగా ప్లాస్మోడియా ఫల్సిపారం, ప్లాస్మోడీయం వైవాక్స్ బారిన పడడం వలన చలి జ్వరం, రోజు విడిచి రోజు జ్వరం బారిన పడతారని ప్రజలు పరిసరాల్లో నీరు నిల్వలేకుండ చూసుకోవాలని, ప్రతీ వారానికి ఒకసారి మన ఇంట్లో ఉన్న పూల కుండిలలో, టైర్లలో చిన్న చిన్న పాత్రలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలకు జాలీలు బిగించుకోవాలని, పొడవు చేతుల చొక్కాలు ధరించాలని, తగు జాగ్రత్తలు పాటించాలని 2030వరకు ఇండియాను మలేరియా రహిత దేశంగా అవతరించేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్, పి.హెచ్.ఎన్ తారమ్మ, హెచ్ఎస్ చిన్ని, మౌనిక జ్యోతి రజిని విజయ పుష్ప ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతులను పొందాలి

### పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బక్క హేమ్లాతండా గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు తాలు, చెత్తాచెదారం, మట్టి పెల్లలు లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేసి కేంద్రానికి తీసుకువస్తే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడ్ రూ.2320, సాధారణకు రూ.2300ను పొందవచ్చు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్ సాయి ప్రసాద్, సెర్ప్ సీసీ సూరారపు సరస్వతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు దామోదర్ నాయక్, లకుపతి, పాతులోతూ వీరన్న, జి.వెంకన్న, బాల్షింగ్, జలంధర్ నాయక్, పి.బాల్య, పంతుల, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోరు మోటార్ల దొంగల ముఠా అరెస్ట్





చిట్యాల (నార్కట్‌పల్లి), మేజర్‌న్యూస్ : నార్కట్‌పల్లి మండలంలో బోరుబావి మోటార్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను నార్కట్‌పల్లి పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బోరు మోటార్ల దొంగతనాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులు అందడంతో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు ఈ నేరస్తులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని నల్గొండ జిల్లాలోని నార్కట్‌పల్లి, కట్టంగూర్, పరిసర మండలాల్లో గత కొద్ది రోజులుగా బోరుబావి మోటార్లు దొంగతనాలకు గురవుతున్న సందర్భంలో ఈ ప్రత్యేక బృందం నిఘ పెట్టి విశ్వసనీయ సమాచారం మేరకు అమ్మనబోలు రోడ్డులో అనుమానాస్పదంగా కనిపించిన నాగరాజు అనే వ్యక్తిని పట్టుకొని విచారించగా మోటార్ల దొంగతనం గుట్టు రట్టయింది పట్టుబడిన నేరస్తులలో మాగి నాగరాజు, సుద్దాల నర్సింహా, బకరం శేఖర్, భాషపాక సైదులు, నల్లమాద లింగయ్య, భాషపాక లింగయ్య ఉన్నారని వీరు చెడు వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో తాము అనుకున్న పథకం ప్రకారం వ్యవసాయ భూముల వద్ద బోరు మోటార్ చోరీలకు పాల్పడుతున్నారని తెలియజేశారు. వీరి నుండి 9.60 లక్షల విలువ గల బోరు మోటార్లను, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ దొంగలను పట్టుకోవడంలో నల్గొండ డిఎస్పి కె.శివరాంరెడ్డి పర్యవేక్షణలో నార్కెట్‌పల్లి సిఐ కె.నాగరాజు, నార్కెట్‌పల్లి ఏస్ ఐ డి క్రాంతి కుమార్, హెడ్ కానిస్టేబుల్ రాము, కానిస్టేబుల్లు గిరిబాబు, సత్యానారాయణ, శివ శంకర్, తిరుమల్ ఇతర పోలీసు సిబ్బంది సహకారముతో ఈ నేరస్తులని పట్టుకోవడములో ప్రతిభ కనభర్చిన సిబ్బందిని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ ప్రత్యేకంగా అభినంధిచారు.

# ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న పలు దుకాణాలకు హోటల్‌లకు జరిమానా



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణంలోని పలు దుకాణాలను, హోటళ్లను మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ సిబ్బంది తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న దుకాణాలకు హోటళ్లకు జరిమానా విధించారు ఈ తనిఖీలలో శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రవణ్, వార్డ్ ఆఫీసర్లు సురేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ః పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి అజీజ్‌పాషాలు అన్నారు. శుక్రవారం పట్టణానికి చెందిన పొనుగుపాటి వెంకటేశ్వరరావు, బత్తిని వెంకటరామనరసమ్మ, బొర్రా శివకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ. 1,45,000ల విలువగల చెక్కులను వారు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉన్న ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొకుండా కార్పోరేట్ హాస్పటల్‌లో నాణ్యమైన వైద్య సదుపాయం పొందుటకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథ కం కింద రూ. 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందచేస్తుందన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన పేదప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సమ్మెట సుబ్బరాజు, మహేష్‌గౌడ్, రామరాజు, చిన్నం శ్రీనివాస్, వీరబాబు పాల్గొన్నారు.

# అదనపు జూనియర్ సివిల్ జడ్జి నియామకం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు న్యాయమూర్తిని నియమిస్తూ హైకోర్టు విజిలెన్స్ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. సత్తుపల్లిలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న షేక్ అయేషా పర్వీన్‌ను హుజూర్‌నగర్ అదన పు జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 73 మంది న్యాయమూర్తులు బదిలీ కాగా వారిలో షేక్ అయేషా పర్వీన్ ఒకరు. బదిలీ కాబడిన న్యాయమూర్తులు మే నెల 1వ తేదీలోపు వారి వారి న్యాయస్థానాలలో పదవీ బాధ్యతలు స్వీకరించాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువు అని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌నాయక్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండలంలోని లింగగిరి గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. ఇంటి చుట్టు పక్కల దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ఇంటి చట్టు పక్కల నీరు నిల్వ లేకుండా చూడాలని, ఇంటి కిటికీలకు జాలీలు అమర్చడం, వస్త్రధారణలో మార్పులు, దోమల నివారణకు క్రీములను పూసుకోవడం, స్ప్రేలు, రసాయనాలతో కూడిన పొగ పెట్టడం ద్వారా దోమలను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారిణి ప ద్మ, పిహెచ్‌ఎన్ నూర్జహాన్ భేగం, హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామ కృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, మంగ, వరలక్ష్మి, ప్రశాంతి, నర్సింగ్ అధికారులు శివ, మరియమ్మ, ఎల్‌టీ రమేష్, ఫార్మాసిస్ట్ ప్రియాంక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్-3 కాల్వ కట్ట పై అక్రమ నిర్మాణాలను తొలగించాలి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : పట్టణంలోని కోదాడ - మిర్యాలగూడ జాతీయ రహదారి పక్కన వెళ్తున్న జాన్‌పాడ్ మేజర్ కాల్వ పరిధిలోని ఆర్ -3 కాల్వ కట్టను కొంతమంది ఆక్రమించుకుని డబ్బా కొట్లు వేసుకుని వ్యాపారాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే కొంత మంది కాల్వ కట్టను ఆక్రమించుకుని నిర్మాణాలు చేసి నివాసం ఉంటున్నారని వారు పేర్కొన్నారు. తాజాగా పోస్టాఫీస్ రోడ్డుకు వెళ్లే కాల్వ కట్టపై కొందరు రాత్రికి రాత్రే డబ్బా కొట్లను వేసుకుని వ్యాపారాలు చేస్తున్నారని, మరికొంత మంది కిరాయికి ఇస్తున్నారని తెలిపారు. రైతుల పొలాలకు సాగునీరు అందించే ఆర్ - 3 కాల్వ కట్ట ఆక్రమణకు గురైతే మున్సిపల్, ఎన్నెస్పీ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. డబ్బా కొట్లు వేసుకుని వాటి ముందు డేరాలు కడుతున్నారని, దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు కలుగుతుంది. ఇటీవల కాల్వ కట్టపై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయగా, దాని చుట్టు పక్కల పనులు చేయడానికి వీలు లేకుండా డబ్బా కొట్లు వేసుకున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ విషయం గురించి అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికి నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి కాల్వ కట్టపై నిర్మించిన డబ్బా కొట్లను , దుకాణాలను తొలగించాలన్నారు. కాల్వ కట్ట ఆక్రమణకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారుల వివరణః ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డిని, ఎన్నెస్పీ అధికారులను వివరణ కోరగా కాల్వ కట్టపై అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బా కొట్లను వెంటనే తొలగిస్తామన్నారు.

# మెగా ఉచిత వైద్య శిబిరం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యోతి హాస్పనటల్, మిర్యాలగూడ వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషన్ అశోక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్యులు గుండె, గ్యాస్ట్రో, కిడ్నిలలో రాళ్లు, మోకాళ్ల నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలపై రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రామస్వామి, డాక్టర్ మువ్వ రామారావు మాట్లాడుతూ గుండెపోటు వలన మరణాలు అధికమవుతున్నాయని, పరిస్థితులను ముందుగానే గుర్తించి సరైన వైద్యం అందించదగలిగితే గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. ప్రజలు ఈ క్యాంపులను ఉపయోగించుకుని ఆరోగ్య పరిరక్షణలో ముందుండాలని తెలిపారు. కార్యక్రమంలో చల్లా ప్రభాకర్‌రెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, కొణతం సీతారాంరెడ్డి, బట్టు మధు, సైదా, గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, చిలకరాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వర రావు, విశ్వనాథం, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ

మిర్యాలగూడటౌన్, మేజర్‌న్యూస్ః మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో 60 మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలకు సంబంధించి పట్టాలు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడతూ మండలంలోని లక్ష్మీపురం, రుద్రారం గ్రామంలోని సర్వేనెం. 437లో గల ప్రభుత్వ భూమిని చదును చేసి , రాళ్లు రప్పలు తొలగించి ఇండ్ల స్థలాలుగా ఏర్పాటు చేసి అట్టి గ్రామంలోని అర్హత కలిగిన 60 మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

# పరిశుభ్రత పాటించాలి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ః ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హోటల్స్, బేకరీ, టిఫిన్ సెంటర్‌ల నిర్వాహకులు పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని పలు హోటల్స్, బేకరీలు, టిఫిన్ సెంటర్లను ఆయన తనిఖీ చేసి జరిమానా విధించారు. పరిశుభ్రత పాటించని యెడల జరిమానా, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ యాకూబ్‌పాషా, శానిటరీ ఇన్స్‌పెక్టర్ షరీఫ్, పర్యావరణ ఇంజనీర్ ప్రవీణ్, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శివదాస్ గురుస్వామి రుణం తీర్చుకోలేనిది

## బీబీనగర్ అయ్యప్ప భక్తులు

భువనగిరి (బీబీనగర్), మేజర్‌న్యూస్ : కెరళ రాష్ట్రానికి చెందిన అయ్యప్ప పరమ భక్తుడు శివదాస్ గురుస్వామి రుణం తీర్చుకోలేనిదని బీబీనగర్ మండ లంలోని అయ్యప్ప భక్తులు అన్నారు. శివదాస్ గురుస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం శివాలయం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని పీఆర్‌జీ ఫంక్షన్ హాల్లో శివదాస్ గురుస్వామి సంతాప సభను ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న అయ్యప్ప భక్తులు పాల్గొని శివదాస్ గురుస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాల క్రితం అయ్యప్ప మాలాధారం గురించి, అయ్యప్ప గురించి, అయ్యప్ప మాల వేసిన భక్తుల క్రమశిక్షన విధానం ప్రతీ ఒక్కరికి తెలియజేసిన గొప్ప మహోన్నత వ్యక్తి శివదాస్ గురుస్వామి అని కొనియాడారు. మండలంలోని ప్రతీ అయ్యప్ప భక్తుడు శివదాస్ గురుస్వామి చేత మొట్టమొదట మాల వేసుకోవడం జరిగిందని తెలిపారు. శివదాస్ గురుస్వామి అశయ సాధనకు ప్రతీ అయ్యప్ప భక్తుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్లోళ్ల శ్యామ్ గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, గురుస్వాములు కాసుల సత్యనారాయణ గౌడ్, బండారు ఆగమయ్య గౌడ్, వన్నాల రమేష్, జిల్కపల్లి బస్వయ్య, సుగ్రీవచారి, గుర్రం బాల్ రెడ్డి, రాగిరి శ్యామ్ గౌడ్, దుడక రమేష్, తాళ్ల జంగయ్య గౌడ్, ఆవుల శ్రీను, కాసుల మహేష్ గౌడ్, తంతరపల్లి ఆంజయ్య గౌడ్, పూర్ణచారి, పంజాల శంకర్ గౌడ్, దొంతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, రాళ్లబండి వెంకటేష్, నెల్లుట్ల బాలకృష్ణ, సామల వేణు, భూపాల్ రెడ్డి, నెల్లుట్ల శ్రీశైలం, పంజాల గణేష్ గౌడ్, దేవరుప్పల శ్రీధర్, శ్రీకాంత్, మున్నా, కుమార్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం ఘటనకు నిరసనగా నిరసన కార్యక్రమాలు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కాశ్మీర్‌లోని పెహల్గాం పర్యాటకులపై ఉగ్రవాద దాడికి నిరసనగా శుక్రవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో మదీనా మస్జిద్‌లో జుమా ప్రార్థనలు నిర్వహించి తదనంతరం ఉగ్రవాద దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉగ్రవాదం నశించాలి అని ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్ సాబ్ అస్గర్ అలీ మాట్లాడుతూ అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రవాదాన్ని భారతదేశ నుండి తరిమివేయాలని అన్నారు. ఇస్లాం అనేది కేవలం శాంతిని మాత్రమే బోధిస్తుందని, ఇస్లాంలో ఉగ్రవాదానికి తావులేదని అన్నారు. ప్రేమ సౌభ్రాతత్వం కలిగి ఉండాలని చెప్పేది ఇస్లాం అని అన్నారు. ఖురాన్ మొత్తంలో ఎక్కడ కూడా ఎదుటివారికి అన్యాయంగా అక్రమంగా బలిగొనడం, ప్రాణ, ఆస్తి నష్టం చేయమని ఎప్పటికీ కూడా ఇస్లాంలో ఖురాన్ లో బోధించదు అని చెప్పారు. ఇతరులకు సాయపడాలి, పేదలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ షరీఫ్, సయ్యద్ సాదక్, మొహ్మద్ అజ్ఘర్, అబ్దుల్ రహీమ్, మొహమ్మద్ ఖయ్యుమ్, సయ్యద్ వహీద్, సయ్యద్ ఖాజా, సయ్యద్ అబ్బాస్, సయ్యద్ ఫరాద్, సయ్యద్ ఆమ్జాద్, మొహమ్మద్ సమీర్, సయ్యద్ అన్వర్, అబ్దుల్ రెహన్, అబ్దుల్ ఫారన్, మొహమ్మద్ హాజీ పాల్గొన్నారు.

***నల్గొండ (రామన్నపేట) :*** పహల్గంలో ఉగ్రమూకలు చేసిన మారణ కాండపై శు



క్రవారం రామన్నపేట బార్ అసోసియేషన్ నిరసన వ్యక్తం చేసి కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎ మజీద్, సీనియర్ న్యాయవాది కంపాటి యాదగిరి మాట్లాడుతూ ఈ సంఘటన చాలా అమానమీయమైనది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి దేశ నాయకులు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా యావత్ దేశం ముక్త కంఠం తో ఏకీభవించాలి అని తెలియజేశారు. దేశ సమైక్యతకు భంగం కలిగించే ఉగ్ర మూకలను కూకటి వేళ్ళతో పెకిలించి వేయాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ నకిరేకంటి మొగులయ్య, ఉపాధ్యక్షులు యదాసు యాదయ్య, సీనియర్ న్యాయవాదులు యాపాల క్రిష్టా రెడ్డి, జినుకల ప్రభాకర్, కెమ రామదాసు, మామిడి వెంకటరెడ్డి, బాసరాజు అశోక్ కుమార్, జగతయ్య, దినేష్, శ్రీశైలం, సంగిశెట్ట బాలరాజు, సుక్క శ్రవణ్ కుమార్ సత్తయ్య, కునూరు శ్రీనివాస్, కందగట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

***హుజూర్‌నగర్ రూరల్ :*** కాశ్మీర్‌లోని పహల్గాంలో అమాయకులైన టూరిస్ట్‌ల మీద ఉగ్రదాడి పిరికిపంద చర్య అని ముస్లింల మత పెద్ద ముఫ్తీ మహమ్మద్ గౌసుద్దీన్ అన్నారు. శుక్రవారం ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించినంతరం బాధితుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థనలు చేసినంతరం మజీద్ వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉగ్రదాడి ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. మరణించిన బాధితులకు, క్షతగాత్రులకు తక్షణ ఆర్థిక సహాయంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు అజీజ్‌పాషా, నిజామొద్దిన్, మజీద్‌భాయ్, మన్సూర్ అలీ, సయ్యద్ రఫీ, లతీఫ్, ఆశ్రప్, అలీ, యూసఫ్, జిలాని, ఖాసీం, సలీం, రషీద్, దస్తగిరి, బాబా, సిరాజ్, మొహినుద్దీన్ పాల్గొన్నారు.



***వలిగొండ :*** పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని




వలిగొండ జామా మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి అఖిల్ పాషా పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముస్లింలు పహల్గాం ముష్కర దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజ్ ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడికి పూనుకోవడం క్రూరమైన చర్య అని, ఇలాంటి అమానవీయ సంఘటనలు పునరావృతం కాకుండా ఉగ్రముకలను అంతమొందించాలని కోరారు. హింసాత్మక సంఘటనలకు ఇస్లాం పూర్తిగా విరుద్ధమని, ఖురాన్‌కు ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమాం రహ్మత్ రజా,ఎండి యూసుఫ్, దాదా ఫక్రుద్దీన్, ఎండి జిలాని, ఎండి ఖుర్షీద్, ఎండి షరీఫ్, ఎండి జాని పాషా, ఎండి ఎస్దాని, మక్సుద్ ఖాన్,ఎండి షనూర్, సమీయుద్దీన్, యూత్ అధ్యక్షులు ఎండి ఫయాజ్, షరీఫ్, షఫీ, మహమూద్,ఆజం, ఆరిఫ్, జాహేద్, ఆబ్బు, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

***హాలియా :*** హలియ పట్టణంలో ముస్లిం మైనార్టీలు పహెల్గాం ఘటనకు నిరసనగా




శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. జమ్ము,కాశ్మీర్ ఉగ్ర దాడిని ఖండిస్తూ హలియ మస్జీద్ కమిటి ఆధ్వర్యంలో నిరసనర్యాలి మసీద్ నుంచి బస్టాండ్ వరకు నిర్వహించి ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మస్జీద్ కమిటి అధ్యక్షులు అన్వరుద్దీన్ మాట్లాడుతూ భారతదేశంలో ఉగ్రవాదానికి తావు లేదని అన్నారు. భారత పౌరులను పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ పై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా మెయిన్ సెంటర్లో ముస్లిం మత గురువులు మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, ఉగ్రవాదం నశించాలని ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక మైనార్టీ నాయకులు మజహర్, మస్జీద్ ఇమామ్ వహీద్, మైనార్టీ నాయకులు అబ్రార్, అంజద్ ఖాన్, డా.హమీద్, డా.జాహేద్, రషీద్, మహమూద్, ఆసిఫ్ ఖాన్, ముస్తఫా, అక్రమ్, ఇమ్రాన్, జాఫర్,సమీర్,అహ్మద్, గౌస్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పై అవగాహన సదస్సు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ వారి కార్యాలయం నందు శనివారం మధ్యాహ్నం 1 గంటలకు గౌరవ రెవెన్యూ డివిజనల్ అధికారి, దేవరకొండ అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం ద్వారా అమల్లోకి వచ్చిన "తెలంగాణ భూభారతి" (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) చట్టం-2025 పై అవగాహన సదస్సు నిర్వహించబడుతుంది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు కూందురు జయవీర్ రెడ్డి, విశిష్ట అతిథిగా కలెక్టర్ నల్గొండ హాజరవుతున్నారు. కావున మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల రైతులు, రైతు సంఘం నాయకులు, ప్రభుత్వ కార్యాలయ ఉద్యోగులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, మహిళా సంఘాల లీడర్లు, రేషన్ డీలర్‌లు, పత్రికా విలేకరులు మరియు వివిధ హోదాల్లోని ప్రజా ప్రతినిధులు ఇట్టి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరనైనది.

# ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు.

# వినతి పత్రం అందజేత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట దేవస్థానంలో జరుగుతున్నటువంటి అవినీతి విషయం పైన మూడు రోజుల క్రితం దేవస్థానం ఈవో కి ఫిర్యాదు చేసినా కూడా ఎలాంటి స్పందన లేదు హయశ్రీ యాడ్స్ యజమాని పైన మరియు దీనికి బాధ్యులు అయినటువంటి డీఈవో అక్రమాల మీద పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీని విషయం పైన శుక్రవారం హైదరాబాదులోని దేవాదాయ ధర్మదాయ శాఖ మినిస్టర్ కొండ సురేఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ, అడిషనల్ కమిషనర్ ఆఫీసులో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్ భువనగిరి రూరల్ అధ్యక్షులు చిర్క సురేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మందారం మల్లేష్ గౌడ్ నరేష్ బోడ బుచ్చిబాబు కర్రె శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి బ్యాంకు నూతన భవన ప్రారంభోత్సవానికి

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ఆహ్వానం



భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో పోచంపల్లి కో-ఆపరే టివ్ అర్బన్ బ్యాంక్ నూతన భవన ము మే 1న మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపు టకు శుక్రవారం బ్యాంక్ చైర్మన్ తడ్క రమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ వారికి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారితోపాటు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా నాయకులు తడ్క వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, మాజీ ఎంపిటిసి కొట్టం కరుణాకర్ రెడ్డి ఉన్నారు.

### కాశ్మీర్ పహాల్గంలో పర్యాటకుల పై

# దాడికి పాల్పడిన ఉగ్రవాదులను అంతమొందించాలి

### సిపిఐ మండల కార్యదర్శి కనకాచారి



డిండి, మేజర్‌న్యూస్ : కాశ్మీర్‌లోని పహాల్గంలో విచక్షణారహితంగా పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులను అంత మొందించాలని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఉగ్రదాడిలో మరణించిన వారిని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. గాయపడిన వారికి అదునాతన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని అన్నారు. కాశ్మీర్‌లో పర్యాటకులను కిరాతకంగా చంపిన జిహాదీ పాక్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులను గుర్తించి అంతమొందించాలని, ఉగ్రదాడికి కారణమైన పాక్ ప్రభుత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ఒంటరి చేయాలని, వాణిజ్య, వ్యాపార, పర్యాటక రంగాల పై ఆంక్షలు విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాన్య పౌరులపై ఉగ్రవాదులు దాడులు హేయమైన చర్య అని, ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్‌లో అలజడి సృష్టించడమే పాక్ ప్రధాన ఉదేశ్యమని, ఉగ్రవాదాన్ని కట్టడి చేయడంలో కేంద్రం ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ఘటనను ముక్తకంఠంతో దేశ ప్రజలందరూ ఖండించాలని అన్నారు. మృతి చెందిన భారత పౌరుల కుటుంబాలకు భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ)డిండి మండల సమితి పక్షాన ప్రగాఢ సానుభూతిని, సంతాపం వ్యక్తం చేశారు.

# బిఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### - రాజినేని వెంకటేశ్వర రావు



డిండి, మేజర్‌న్యూస్ : ఈ నెల 27వ తేదీన (ఆదివారం) బీఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు అన్నారు. శుక్రవారము ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఈ నెల 27న అనగా ఆదివారం నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆ పార్టీ నాయకులు వనరులను దోచుకుంటూ తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో సంక్షేమం అభివృద్ధి తెలంగాణ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రజతోత్సవ సభకు డిండి మండలం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య అకస్మాత్తుగా చెందాడు ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఏజెఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిమినేటి జంగారెడ్డి ఏర్పాటు చేసిన 5000 వేల రూపాయలు ఆర్థిక సాయంను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రికార్డును సరిచేసి ఇవ్వాల్సిందిగా కార్యదర్శికి తెలిపిన డిపివో



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ఐటీపాముల పాపయ్య మరియు ఐటిపాముల రాజు మధ్యలో ప్లాట్ స్థలం వివాదంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తప్పుడు ధ్రువీకరణ పత్రం ఇవ్వడంతో పాపయ్య కుమారుడైన ఐటిపాముల ప్రభాకర్ ఇటీవల కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అట్టి ఫిర్యాదు పై శుక్రవారం డిపివో సునంద ప్లాట్ స్థలం పరిశీలన చేసి తప్పుడు ధ్రువీకరణ ఇచ్చిన పంచాయతీ కార్యదర్శుని మందలించి వెంటనే ఐటిపాముల పాపయ్య కుమారులైన ఐటిపాముల ప్రభాకర్‌కు ప్లాట్ ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిందిగా ఆదేశించింది అంతేకాకుండా ఐటిపాముల రాజుకు తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి గ్రామ పంచాయతీ నుంచి ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని ఆమె సూచించారు.

### కార్మెల్ మాత పండుగ ఉత్సవాలల్లో

# ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న బుసిరెడ్డి పాండన్న



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం, బొల్లారం గ్రామ అంబేద్కర్ యూత్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై కార్మెల్ మాత పండుగ ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న తదనంతరం ఎఫ్.ఆర్ సురేష్, యస్.సి.జె విచారణ గురువు, ఎఫ్.ఆర్ సురేష్ చౌటుప్పల్ స్కూల్ ప్రిన్సిపాల్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. పాండన్న మాట్లాడుతూ ప్రేమ, కరుణ గల కార్మెల్ మాతని మనం ఆరాధించాలని, మన కార్మెల్ మాత మన కష్ట, నష్టాలను తీరుస్తుందని చెప్పారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,గుడి పెద్దలు కె.రాములు,జంగాల రామ్మూర్తి, జి.ఆనంద్, జంగాల ఆనంద్, టీం మెంబర్స్ జంగాల పురుషోత్తం, మాదరి బాలరాజు, జంగాల సతీష్, జంగాల శ్రావణ్, మాదరి సునీల్, జంగాల వినోద్, జంగాల శ్రీకృష్ణ, కామళ్ళ శేఖర్, కామళ్ళ లక్ష్మీ నారాయణ, జంగాల వినయ్, జంగాల వినోద్, జంగాల విశాల్, సాతిరి నవీన్, సాతిరి ప్రవీణ్, చింతపల్లి సత్యనారాయణ, నాగటి మధు, నాగటి దావిద్, జంగాల సత్యనారాయణ, జంగాల సతీష్,నాగటి గిరి, కొరె సాయి, చామల మధుసూదన్ రెడ్డి, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,బోనూతల కార్తిక్ రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, నిమ్మల శ్రీకాంత్ రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి, తేరా అఖిల్ రెడ్డి, అనుముల కోటేష్, గజ్జల శివారెడ్డి, పోలోజు రమేష్ చారి, ఇస్రం లింగస్వామి, కొడుమూరు వెంకటరెడ్డి, కొడుమూరు నారాయణ రెడ్డి, నితిన్, పాశం శ్రీనివాస రెడ్డి, బొల్లారం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలిశెట్టి అనిల్ కుమార్ ఆర్థిక సహాయము అందజేత



భువనగిరి, మేజర్‌న్యూస్ : భవిష్యత్తులో తన వార్డులోని ప్రతి పేద కుటుంబాన్ని అన్ని విధాలుగా తన ఫౌండేషన్ "పోలిశెట్టి ఫౌండేషన్' ద్వారా ఆదుకుంటానని రాజకీయవేత్త, సామాజికవేత్త పోలిశెట్టి అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ పరిధిలోని ఒకటేవాడు అర్బనీ కాలనీకి చెందిన పేద కుటుంబీకుడు ఎల్లంపల్లి మోహన్ రెడ్డి అనారోగ్యంతో చనిపోవడం జరిగినదని, విషయం తెలుసుకొని ఆ పార్థివ దేహం పై పుష్పగోచం ఉంచి, తన ఫౌండేషన్ ద్వారా ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినారు. ఈ ఒకటో వార్డులో పేద కుటుంబాల చెందిన వారికి తన ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్,పాషా, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర సదస్సునును విజయవంతం చేయండి

### జేబిఎం-జిల్లా చైర్మన్ కొడారి వెంకటేశం




భువనగిరి, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో శనివారం (ఏప్రియల్ 26 న) జరిగే మొట్టమొదటి రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్ కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 11 నుండి 18 సంవత్సరాల వయసు కలిగిన బాల బాలికలకు రాష్ట్ర సదస్సులో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ లో విద్యార్థులకు ఓరియెంటేషన్, క్రీడలు, పర్సనాలిటీ డెవలప్మెంట్, తెలంగాణ ఉద్యమం, పంచాయతీ రాజ్ వ్యవస్థ, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారని ఆయన అన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులకు అతిథులచే సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారని ఆయన అన్నారు. రాష్ట్ర సదస్సులో జవహర్ బాల్ మంచ్ జాతీయ చైర్మన్ జి. వి.హరి జీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టిపిసిసి ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్, నాయకులు పాల్గొంటారని ఆయన అన్నారు. సదస్సులో జవహర్ బాల్ మంచ్ తెలంగాణ రాష్ట్ర కమిటీని ఎన్నుకుంటారని ఆయన తెలిపారు. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి సుమారు 300 మంది బాలబాలికలు పాల్గొంటారని ఆయన అన్నారు.

# మేడేను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మే 1వ తేదీన జరుగుతు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి కోరారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని 14 వార్డులో నాల్గవశాఖ నందు ఇందిరాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా ప్రతి కార్మిక, కర్షకులు పార్టీ జెండాలతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం కాశ్మీర్ ఉగ్రదాడిలో మృతి చెందిన కుటుంబాలకు కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్ర మంలో దుగ్గి బ్రహ్మం,రేపాకుల వీరస్వామి,రేపాకుల మురళి, పిఏసిఎస్ డైరక్టర్ ఇందిరాల లక్ష్మీ, ఇందిరాల నర్సయ్య, వెంకన్న, నాగలక్ష్మీ, యశోద, ఆదిలక్ష్మీ, వరలక్ష్మీ, కోటమ్మ పాల్గొన్నారు.

సూర్య



# స్వర్ణగిరిలో శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ

భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించ డం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబ రాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో, విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# వేసవి సెలవులలో ఊర్లకు వెళ్లే వారికి సూచనలు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : వేసవి సెలవు దినాలలో సొంత ఊరికి, టూర్లకి వెళ్లే వారు ముందుగా వారి ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు అనగా బంగారం వెండి ఆభరణాలు, నగదును సాధ్యమైనంతవరకు బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోగలరు లేదా మీ వెంట తీసుకెళ్లగలరు. మీ ఇంటికి తాళాలు వేసి డోర్ కర్టెన్ కవర్ చేసేటట్లు ఉంచగలరు. ఇంటి లోపల ఒక లైటు వేసి ఉంచగలరు. మీ ఇంటి చుట్టుపక్కల వారిని మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పగలరు. మీ ఇంటికి సీసీటీవీ కెమెరాలు అమర్చుకొని వాటిని ఫోనుకి అనుసంధానం చేసి అప్పు డప్పుడు చూస్తూ ఉండగలరు. ఒకవేళ మీ వెంట బంగారు ఆభరణాలు తీసుకెళ్తున్నట్లయితే బస్సులు ఎక్కేటప్పుడు రద్దీ లేని బస్సుల్లో వెళ్లడానికి ప్రయత్నం చేయగలరు. బస్సులు ఎక్కేటప్పుడు ఎవరైనా గుర్తు తెలియని మహిళలు బురకాలు వేసుకుని గాని, సాదా దుస్తుల్లో గాని ఉండి మిమ్మల్ని ఎక్కేటప్పుడు గాని దిగేటప్పుడు గాని అటు ఇటు తోయడం గాని, మీ వెంట కూర్చున్నప్పుడు మీ దృష్టిని మరల్చి బ్యాగులు నుండి పర్సులో నుండి దొంగిలించే అవకాశం ఉన్నది కావున జాగ్రత్త వహించగలరు. పాలు, పేపర్ వేసేవారికి వేయవద్దని చెప్పగలరు. గేటు తాళాలు లోపల వైపు నుంచి వేసుకోగలరు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటవైపు వేయకూడదు. మీ వాహనాల తాళపు చేతులను ఇంటి లోపల కనిపించకుండా దాచగలరు. మీరు ఊరికి వెళుతున్నట్లయితే సమాచారాన్ని పోలీస్ స్టేషన్లో ఇవ్వగలరు. అలాగే ఎండాకాలం ఆరు బయట పడుకునే వారు వారి ఇంటికి తాళం వేసి పడుకోగలరు. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాలలో సంచరించినట్లయితే వెంటనే సమాచారాన్ని గుర్రంపోడు పోలీసువారికి తెలియజేయగలరు. పై సూచనలు పాటిస్తూ మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకొని, పోలీసు వారికి సహకరించగలరు.

# ఎమ్మెల్యే రాజన్న చొరవతో గుండ్లోరిగూడెంకి బీటీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

## - హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

## - బీటి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన పంచాయతీ రాజ్ శాఖ డీఈఈ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలో నూతనంగా గ్రామ పంచాయతీగా ఏర్పడిన గుండ్లోరిగూడెం గ్రామానికి సరియైన రోడ్డు సౌకర్యం లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. చాలా కాలం నుంచి మట్టి రోడుతో గ్రామస్తులు అవస్థలు పడటంతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రూ.ఒక కోటి పదిహేను లక్షలతో అడ్డరోడ్డు నుండి గుండ్లోరిగూడెం గ్రామం వరకు 1.5 కి.మీ బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేయించారు. శుక్రవారం అట్టి బీటీ రోడ్డు నిర్మాణం పనులు మొదలు కావడంతో నాణ్యత పనులను పంచాయతీ రాజ్ డీఇఇ నాగేశ్వరరావు, ఏఈఈ సతీష్ రెడ్డి పనులను పరిశీలించారు. దీంతో గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తూ మా గ్రామం కష్టాలు తీరాయని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి నాగరాజు, సింగం నరసింహ, దండు దుర్గయ్య, మధుసుధన్ రెడ్డి, శ్రీశైలంలు ఉన్నారు.

# ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన ఎస్పీ



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణంలోని 65 వ నంబరు జాతీయ రహదారి పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం పరిశీలించారు. రహదారి పైన వచ్చే వాహనదారులకు, పాదచారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా సులువుగా వెళ్ళే విధంగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని అధికారులకు సూచనలు చేశారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలు జారీ చేశారు.

# అభివృద్ధి పనులకు త్వరలో శంకుస్థాపన

## హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్గొండ (రామన్నపేట), మేజర్‌న్యూస్ : రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం గ్రామం నుండి కొత్తగూడెం వరకు కోటి ఐదు లక్షల వ్యయంతో రోడ్డు పనులు ప్రారంభించుటకు గ్రామాలలో ఇతర అభివృద్ధి పనుల కోసం శుక్రవారం నకిరేకల్ పట్టణంలో ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసిన కొత్తగూడెం మాజీ సర్పంచ్ చిల్లర కైలాసం, స్థానిక నాయకులు శంభాల వెంకటేశం. ఈ సందర్భంగా ఇతర అభివృద్ధి పనుల గురించి, రోడ్డు శంకుస్థాపన పనుల కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలియజేశారని తెలిపారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యానాయక్



నల్గొండ (రామన్నపేట), మేజర్‌న్యూస్ : నరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను శుక్రవారం నకిరేకల్‌లోని ఆయన నివాసంలో వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యానాయక్, వైస్ ఛైర్మన్ సిరిగిరెడ్డీ మాల్లారెడ్డి, డైరెక్టర్ నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.